'రాజ్య సంస్కరణ' ఈ-పేపర్ కోసం ఇక్కడ స్కాన్ చేయండి..

రాజ్య సంస్కరణ

TGBIL/26/A6717 RAJYA SAMSKARANA తెలుగు దినపత్రిక

www.rajyasamskarana.com

'రాజ్య సంస్కరణ' ఈ-పేపర్ కోసం ఇక్కడ స్కాన్ చేయండి..

మేడ్చల్ మల్కాజిగిరి | సంపుటి : 1 | సంచిక : 66 | మంగళవారం | 20.10.2026 | పేజీలు : 8 | వెల రూ. 2

Medchal Malkajgiri | Volume: 1 | Issue: 66 | Tuesday | 20.10.2026 | Pages: 8 | Rate: 2

పాఠకులకు, ప్రకటన కర్తలకు విజయ దశమి శుభాకాంక్షలు. పర్వదినం సందర్భంగా మంగళవారం సెలవు. పున: దర్శనం బుధవారం



తెలుగు రాష్ట్రాలకు హెచ్చరిక

బంగాళాఖాతంలో ఆవర్తనం

ఉరుములు, ఈదురుగాలులు

మూడు రోజుల పాటు వర్షాలు

ఎండలతో అల్లాడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వాతావరణం ఒక్కసారిగా మారనుంది. తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లోనూ పలు జిల్లాలకు వర్ష సూచన జారీ అయింది. (3లో..)

గ్లోబల్ సమ్మిట్.. జట్ స్పీడ్!



2లో..

- ఫ్యూచర్ సిటీపై సీఎం ఫోకస్
- గడువుకు ముందే పనులు పూర్తి
- అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు

తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా నిలబెట్టే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీపై ప్రత్యేక దృష్టి సారించారు. సోమవారం భారత్ ఫ్యూచర్ సిటీలో పర్యటించిన ఆయన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణ పనులను పరిశీలించారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026'కు అంతర్జాతీయ స్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశ, విదేశాల పారిశ్రామికవేత్తలను ఆకట్టుకునేలా సదస్సు ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు.



అమ్మా భవానీ.. దేశాన్ని కాపాడమ్మా!

దుష్టశక్తులపై ధర్మవిజయం.. కరువుపై కర్మయుద్ధం!

యువశక్తి, శ్రమశక్తి, ఐక్యతతోనే భారత్‌కు విజయపథం!

దసరా వచ్చింది.. కానీ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరిసిందా? విజయదశమి వచ్చింది.. కానీ ప్రతి రైతు గుండెల్లో ధైర్యం నిండిందా? పంటలతో పచ్చగా కళకళలాడాల్సిన పొలాల్లో కరువు ఛాయలు.. పండుగ వెలుగుల వెనుక ప్రజల కష్టాలు.. దేశం ముందున్న సవాళ్లకు తోడుగా ఎల్‌నినో ఆందోళనలు! ప్రకృతి పరీక్షిస్తుంటే.. ప్రజలు పోరాడుతున్నారు. అన్నం పెట్టే రైతన్న ఆశగా ఆకాశం వైపు చూస్తుంటే.. దేశాన్ని నిర్మించే శ్రామికుడు చెమటోడుస్తున్నాడు. భవిష్యత్తును భుజాలపై మోసే యువత అవకాశాల కోసం ఎదురుచూస్తోంది. ఈ సంక్షోభాల మధ్య భారత్ ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే ఏం చేయాలి? కేవలం ప్రార్థనలు సరిపోతాయా? పండుగ సంబరాలు మాత్రమే సమస్యలను తొలగిస్తాయా? కాదు.. భక్తితో పాటు బాధ్యత, సంకల్పంతో పాటు కార్యాచరణ, వ్యక్తిగత విజయంతో పాటు సమష్టి ప్రయాణం అవసరం. దుష్టశక్తుల నుంచి దేశాన్ని కాపాడాలని తల్లి భవానీని వేడుకునే వేళ.. మనలోని స్వార్థం, ద్వేషం, నిర్లక్ష్యంపై కూడా యుద్ధం ప్రకటించాలి. రైతుకు భరోసా.. కార్మికుడికి గౌరవం.. యువతకు అవకాశాలు.. ప్రజల మధ్య ఐక్యత! ఈ నాలుగు స్తంభాలపైనే భారత విజయసౌధం నిలవాలి. అమ్మవారి ఆశీస్సులు మనకు ధైర్యాన్నివ్వాలి.. మన సమష్టి శ్రమ దేశానికి విజయాన్ని అందించాలి! ఈ విజయదశమి చెబుతున్న అసలు సందేశం ఏమిటి? దేశాన్ని ముందుకు నడిపించే చోదకశక్తికి మనం ఎలా అండగా నిలవాలి? ఆలోచింపజేసే ఈ సందేశం ప్రతి భారతీయుడి మనసును తట్టాలి!



ధర్మవిజయానికి ప్రతీక

విజయదశమి పండుగ: సీఎం రేవంత్ రెడ్డి

విజయదశమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు.



దసరా స్ఫూర్తితో ధర్మవిజయం

మాజీ సీఎం కేసీఆర్

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. (2లో..)



2లో..

ఎల్‌నినో ముప్పు భట్టి నేతృత్వంలో కమిటీ!

315 మండలాల్లో కరువు ఛాయలు

కరువు పరిస్థితులపై మంత్రివర్గ ఉపసంఘం

విద్యుత్, సాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి



2లో..

3.42 కోట్ల మందికి ఆహార భరోసా

14 నెలల ఆహార భద్రతకు ప్రణాళిక!

ఎల్‌నినో ముప్పుపై ముందస్తు చర్యలు

రేషన్‌లో నిత్యావసరాల పంపిణీపై పరిశీలన



2లో..

సర్కారుది ఆరు నెలల నిర్లక్ష్యం

ఎల్‌నినోపై బీఆర్ఎస్ విమర్శలు

కరువు నివారణకు ప్రత్యేక బడ్జెట్ కావాలి

ఆలస్యంగా కమిటీ ఏర్పాటన్న దాసోజు

2లో..

అర్హులందరికీ సొంతింటి భరోసా

చివరి పేదవాడి వరకు ఇందిరమ్మ ఇల్లు!

ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమం: పొంగులేటి

హైదరాబాద్‌లో కొత్త బోర్లకు నో!

ఎల్‌నినో ముప్పుపై సీఎస్ సమీక్ష

తాగునీరు, విద్యుత్‌పై కీలక చర్యలు

2లో..

అమ్మాయిగా అబ్బాయి

34 నకిలీ ఖాతాలతో 24 లక్షల దోపిడీ!

నగ్న చిత్రాలతో బెదిరింపులు

పోలీసులకు చిక్కిన నిందితుడు



రాజ్య సంస్కరణ

జమ్మి బంగారంలా బంధాలు బలపడాలి..
శమి సిరుల్లా సంతోషాలు విస్తరించాలి..
దుర్గమ్మ కరుణతో కష్టాలు తొలగాలి..
విజయదశమి వెలుగులతో జీవితాలు వెలగాలి!

రాజ్య సంస్కరణ పాఠకులకు, శ్రేయోభిలాషులకు,
ప్రజలందరికీ ఈ విజయదశమి సకల శుభాలను,
ఆయురారోగ్య ఐశ్వర్యాలను, విజయాలను అందించాలని
మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం.

విజయదశమి శుభాకాంక్షలు!

- గుండెబోయిన వెంకన్న
చీఫ్ ఎడిటర్,
రాజ్య సంస్కరణ తెలుగు దినపత్రిక



గ్లోబల్ సమ్మిట్.. జట్ స్పీడ్!

- ఫ్యూచర్ సిటీపై సీఎం ఫోకస్
- గడువుకు ముందే పనులు పూర్తి
- అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు

వ్యాపార సదస్సుకే పరిమితం కాదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాజకీయ, ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే చారిత్రక వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. ఏర్పాట్ల కోసం ప్రత్యేక కమిటీని నియమించి, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతూ ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలని స్పష్టం చేశారు.

గడువుకు ముందే నిర్మాణాలు పూర్తి చేయాలి

స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సీఎం సూచించారు. నిర్దేశిత గడువుకు 15 రోజుల ముందుగానే పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. బహిరంగ ప్రాంగణ పనులను నవంబరు 15లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమ్మిట్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను నవంబరు నెలాఖరులోగా సిద్ధం చేయాలని అధికారులకు గడువు విధించారు.

తెలంగాణ భవిష్యత్తుకు కీలక వేదిక

'మీ పెట్టుబడులకు మాది భరోసా' అనే నినాదంతో నిర్వహించనున్న ఈ గ్లోబల్ సమ్మిట్ కేవలం

పోలీస్ కమిషనరేట్ ప్రారంభం.. కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన

ఫ్యూచర్ సిటీ పర్యటనకు ముందు ఇబ్రహీంపట్నంలో నూతనంగా నిర్మించిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను సీఎం ప్రారంభించారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయాన్ని ప్రారంభించి, తరుణ్ జోషికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని సందర్శించి, ఎఫ్‌సీడీఏ కార్యాలయ ఆవరణలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐయూఎం) క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, డీజీపీ సీవీ ఆనంద్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సొంతింటి భరోసా

- మంజూరులో పారదర్శకతకు పెద్దపీట
- చివరి పేదవాడి వరకు ఇందిరమ్మ ఇల్లు!
- ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమం: పొంగులేటి

తెలంగాణలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా పేదరికాన్ని ప్రామాణికంగా తీసుకొని లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. చివరి అర్హుడికి న్యాయం జరిగే వరకు ఇళ్ల మంజూరు ప్రక్రియ కొనసాగుతుందని భరోసా ఇచ్చారు. దసరా సందర్భంగా సోమవారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీని ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇళ్ల నిర్మాణం నిరంతరాయంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా లక్షల ఇళ్ల నిర్మాణం

మొదటి విడతలో 4.50 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి వెల్లడించారు. హైదరాబాద్‌లో మరో లక్ష ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టడంతో పాటు ఇందిరమ్మ టవర్స్ పనులు ప్రారంభించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలు, తండాల్లోని అర్హులకూ విడతలవారీగా ఇళ్లు అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే సుమారు 2.30 లక్షల నుంచి 2.40 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని వివరించారు. మూడో, నాలుగో విడతల్లోనూ అర్హులకు ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.

సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యం

ఆర్థికపరమైన సవాళ్లు ఎదురైనా పేదల సంక్షేమంలో ప్రభుత్వం వెనక్కి తగ్గదని పొంగులేటి తెలిపారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనూ అర్హులకు ఇళ్లు మంజూరు చేస్తున్నామని, ఎంపికలో పక్షపాతానికి తావులేకుండా పారదర్శకత పాటిస్తున్నామని పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్‌కార్డులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా,



రైతు రుణమాఫీ, రైతు బీమా పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తున్నామని వివరించారు. సంక్షేమ ఫలాలు చివరి లబ్ధిదారుడికి చేరడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మంత్రి రాష్ట్రప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

హైదరాబాద్‌లో కొత్త బోర్లకు నో!

- ఎల్‌నినో ముప్పుపై సీఎస్ సమీక్ష
- తాగునీరు, విద్యుత్‌పై కీలక చర్యలు

హైదరాబాద్‌లో నిర్మాణ పనుల కోసం కొత్త బోరుబావుల తవ్వకాలకు అనుమతులు ఇవ్వొద్దని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా జిల్లా, మండల స్థాయిలో ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఉమ్మడి జిల్లాల ప్రత్యేక అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పరిస్థితులను సమీక్షించారు. హైదరాబాద్‌లో తాగునీటి అవసరాలకు మాత్రమే నిబంధనల ప్రకారం బోర్ల తవ్వకాలకు అనుమతించాలని, ప్రస్తుతం ఉన్న బోర్లను మరింత లోతుగా తవ్వేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నల్లాలకు అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడుతున్న వారిపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

విద్యుత్ పాడుపు.. ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేకున్నా వ్యవసాయ, గృహ అవసరాలకు సరఫరా చేస్తున్నామని సీఎస్ తెలిపారు. పరిశ్రమలకు విద్యుత్ కోతలు విధించడం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ పొదుపు పాటించాలని, పగటిపూట అత్యవసర పరిస్థితుల్లో ఏసీలను 25 డిగ్రీల వద్ద వినియోగించాలని సూచించారు. సాయంత్రం ఆరు గంటల తర్వాత ఏసీల వాడకాన్ని తగ్గించాలని ఆదేశించారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో గరిష్ఠ ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలని, యాదాద్రి థర్మల్ కేంద్రంపై ప్రత్యేక అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంపై త్వరలో అఖిలపక్ష, కేబినెట్ సబ్‌కమిటీ సమావేశాలు నిర్వహించనున్నారు.



జలాశయాలపై ఒత్తిడి.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

మంజీరా, సింగూరు నుంచి నీటి సరఫరా లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా హైదరాబాద్‌కు నీటిని అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. మిషన్ భగీరథ నుంచి 60 ఎంజీడీల నీటిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. నవంబరు 1 నుంచి నిర్మాణ పనులకు శుద్ధి చేసిన మురుగునీటిని గ్రీన్ ట్యాంకర్ల ద్వారా అందించనున్నారు. రంగారెడ్డి జిల్లాలో భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకు జూన్ వరకు నీరందించాలంటే పాలేరు జలాశయంలో నాలుగు టీఎంసీలు అవసరం కాగా, ప్రస్తుతం రెండు టీఎంసీలే ఉన్నాయని అధికారులు తెలిపారు.

ఎల్‌నినో ముప్పు

భట్టి నేతృత్వంలో కమిటీ!

- 315 మండలాల్లో కరువు ఛాయలు
- కరువు పరిస్థితులపై మంత్రివర్గ ఉపసంఘం
- విద్యుత్, సాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి



తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం, కరువు పరిస్థితులను సమీక్షించి అవసరమైన చర్యలు సూచించేందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. అక్టోబర్ 19న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదవడం, 315 మండలాల్లో కరువు ఛాయలు నెలకొనడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ముఖ్యమంత్రి సలహాదారు కె. రామకృష్ణారావు ప్రత్యేక ఆహ్వానితుడిగా వ్యవహరిస్తారు. ప్రణాళిక శాఖ కార్యదర్శి కన్వీనర్‌గా ఉంటారు. పరిస్థితులను పర్యవేక్షించడం, శాఖలకు సూచనలు ఇవ్వడం, కేంద్రానికి నివేదించాల్సిన అంశాలను గుర్తించడం కమిటీ బాధ్యతలు.

విద్యుత్ డిమాండ్ పెరుగుదలపై ఆందోళన

ఎల్‌నినో ప్రభావాన్ని కొవిడ్ స్థాయి విపత్తుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో పోల్చారు. అధిక ఉష్ణోగ్రతలతో విద్యుత్ వినియోగం పెరగడం, నీటి కొరతతో జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గడం రాష్ట్రానికి సవాలుగా మారాయి. అక్టోబర్ 15న రాష్ట్ర విద్యుత్ డిమాండ్ 20,003 మెగావాట్లకు చేరగా, అదే రోజు 334.54 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగమైంది. అక్టోబర్ 16న వినియోగం 337.8 మిలియన్ యూనిట్లుగా నమోదైంది. అక్టోబర్ 1 నుంచి 15 వరకు రోజువారీ గరిష్ఠ డిమాండ్ సగటు 19,289 మెగావాట్లుగా ఉంది. హైదరాబాద్‌లో అక్టోబర్ 15న డిమాండ్ 4,220 మెగావాట్లకు చేరింది. ఆ రోజు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ 228.14 మిలియన్ యూనిట్ల సరఫరా నమోదు చేసింది. సాగు, తాగునీరు, విద్యుత్ అవసరాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది.

3.42 కోట్ల మందికి

ఆహార భరోసా

- 14 నెలల ఆహార భద్రతకు ప్రణాళిక!
- ఎల్‌నినో ముప్పుపై ముందస్తు చర్యలు
- రేషన్‌లో నిత్యావసరాల పంపిణీపై పరిశీలన

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం, పంట నష్టాలు, ఆహార ధరల పెరుగుదల సంభవించే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తోంది. ప్రజాపంపిణీ వ్యవస్థపై ఆధారపడిన 3.42 కోట్ల మంది ఆహార భద్రతకు భరోసా కల్పించేలా 14 నెలలకు సరిపడా ధాన్య నిల్వలు సిద్ధం చేయాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం సచివాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షలో ధాన్యం సేకరణ, గోదాముల్లో నిల్వల నిర్వహణపై చర్చించారు. రాష్ట్రానికి నెలకు 2.38 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం కాగా, వార్షిక అవసరం 28.56 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉందని తెలిపారు. రాబోయే పంట దిగుబడిపైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

28.03 లక్షల టన్నుల బియ్యం లభ్యత

అక్టోబర్ 16 నాటికి రాష్ట్ర గోదాముల్లో 9.64 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వ ఉందని అధికారులు వెల్లడించారు. పెండింగ్ కస్టమ్ మిల్లింగ్ బియ్యంతో పాటు ఇతర సరఫరాల ద్వారా మరో 18.39 లక్షల



టన్నులు రావాల్సి ఉంది. ఈ నిల్వలన్నీ కలిపితే 28.03 లక్షల టన్నుల బియ్యం అందుబాటులోకి వస్తుందని అంచనా. ఇవి సుమారు 11.7 నెలల అవసరాలకు, అంటే 2027 సెప్టెంబర్ వరకు సరిపోతాయని అధికారులు తెలిపారు. బకాయి బియ్యాన్ని గడువులోగా గోదాములకు చేర్చాలని మంత్రి ఆదేశించారు.

రేషన్‌లో నిత్యావసరాల పంపిణీపై కసరత్తు

ధరల భారాన్ని తగ్గించేందుకు రేషన్ దుకాణాల ద్వారా గోధుమపిండి, కందిపప్పు, పామాయిల్, చక్కెర, చింతపండు, కారం పొడి పంపిణీ చేసే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. సబ్సిడీ ధరలు, సరుకుల పరిమాణాలు, సేకరణ విధానం, ప్రభుత్వంపై పడే ఆర్థిక భారాన్ని లెక్కించాలని మంత్రి సూచించారు. సమగ్ర ప్రతిపాదన సిద్ధమైన తర్వాత పంపిణీపై నిర్ణయం తీసుకోనున్నారు. సమీక్షలో పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్రతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సర్కారుది ఆరు నెలల నిర్లక్ష్యం

- ఎల్‌నినోపై బీఆర్ఎస్ విమర్శలు
- ఆలస్యంగా కమిటీ ఏర్పాటన్న దాసోజు

తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం, కరువు పరిస్థితులపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ తీవ్రంగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కరువు నివారణ కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘానికి బహిరంగ లేఖ రాస్తూ 23 ప్రశ్నలు సంధించారు. ఏప్రిల్‌లోనే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, అక్టోబర్ 19న కమిటీ ఏర్పాటు చేయడం ఏమిటని నిలదీశారు. నిర్దిష్ట గడువు, నిధుల కేటాయింపులు, స్పష్టమైన కార్యాచరణలేని జీవో నంబర్ 1523 కాలయాపనకే పరిమితమవుతుందని విమర్శించారు. కరువు మండలాలను ప్రకటించకపోవడం, రైతులకు అత్యవసర సహాయం అందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. సుమారు 10 లక్షల ఎకరాల పంటలకు ముప్పు పొంచి ఉందని పేర్కొన్నారు.



నీరు, విద్యుత్ సంక్షోభంపై నిలదీత

కన్నెపల్లి పంపులు నడపకపోవడంతో గోదావరి జలాలు వృథా అవుతున్నాయని శ్రవణ్ ఆరోపించారు. మేడిగడ్డ సమస్యను సాకుగా చూపి కాళేశ్వరం నీటిని వినియోగించడం లేదని విమర్శించారు. తాగునీటి అవసరాల కోసం జిల్లాకు కోటి రూపాయల చొప్పున కేటాయించడం సరిపోతుందా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మూడు లక్షల నల్లా కనెక్షన్లకు నీటి ముప్పు పొంచి ఉన్నా, ఉపసంఘంలో పురపాలక శాఖకు ప్రాతినిధ్యం ఎందుకు లేదని నిలదీశారు. విద్యుత్ డిమాండ్ 20,003 మెగావాట్లకు చేరడం, బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేయడం, యాదాద్రి ప్లాంట్‌లో బొగ్గు నిల్వలు పరిమితంగా ఉండటంపై ఆందోళన వ్యక్తం చేశారు.

అత్యవసర బడ్జెట్ కోరిన బీఆర్ఎస్

ఎల్‌నినోను కొవిడ్ తరహా విపత్తుగా అభివర్ణించిన ముఖ్యమంత్రి, రైతుల కోసం ప్రత్యేక నిధులు ఎందుకు కేటాయించలేదని శ్రవణ్ ప్రశ్నించారు. కరువు నివారణపై చర్చించేందుకు శాసనసభ, శాసనమండలి ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రైతులకు తక్షణ సహాయం అందించేందుకు అనుబంధ బడ్జెట్ ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరారు. ఉపసంఘం 15 రోజుల్లో తొలి నివేదిక సమర్పించేలా ఉత్తర్వులు సవరించి, సమావేశ వివరాలు, సిఫార్సులను ప్రజలకు వెల్లడించాలని సూచించారు. ప్రభుత్వ విధానాలు, పరిపాలనా వైఫల్యాలే సంక్షోభాన్ని తీవ్రం చేశాయని ఆయన ఆరోపించారు.

అమ్మాయిగా అబ్బాయి

- 34 నకిలీ ఖాతాలతో
- 24 లక్షల దోపిడీ!
- వెయ్యి మందితో పరిచయాలు
- నగ్న చిత్రాలతో బెదిరింపులు
- పోలీసులకు చిక్కిన నిందితుడు



సోషల్ మీడియాలో అందమైన అమ్మాయి పేరుతో పరిచయం.. నమ్మకం కుదిరాక వ్యక్తిగత సంభాషణలు.. ఆ తర్వాత అసభ్య చిత్రాలు, వీడియోలతో బ్లాక్‌మెయిల్! ఇదీ హైదరాబాద్‌లో వెలుగుచూసిన హనీట్రాప్ మోసం వెనుక కథ. ఒంటరితనం, పరిచయం కావాలనే ఆసక్తి, వ్యక్తిగత విషయాలను పంచుకునే నమ్మకాన్ని ఆసరాగా చేసుకున్న కొండభట్ల పావన్ కుమార్ చివరకు పోలీసులకు చిక్కాడు. కూకట్‌పల్లి బాలాజీనగర్‌కు చెందిన పావన్ స్వస్థలం కొత్తగూడెం జిల్లా. మహిళల పేర్లతో 34 నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించి వెయ్యి మందికి పైగా వ్యక్తులతో పరిచయాలు పెంచుకున్నట్లు చార్మినార్ డీసీపీ కిరణ్ ఖరే వెల్లడించారు. ఇతర మహిళల నగ్న చిత్రాలు, వీడియోలను పంపి బాధితుల నుంచి అలాంటి కంటెంట్ కోరేవాడని పోలీసులు గుర్తించారు. అనంతరం వాటిని అడ్డుపెట్టుకుని బెదిరింపులకు దిగేవాడు.

'అన్నయ్య'గా మరో పాత్ర.. బెదిరింపులతో వసూళ్లు!

మహిళగా పరిచయమైన నకిలీ ఖాతా వెనుక నుంచి మరో పాత్రలోకి మారేవాడు నిందితుడు. ఆ మహిళకు అన్నయ్యనంటూ బాధితులకు ఫోన్‌లు, వాట్సాప్ సందేశాలు పంపి డబ్బులు డిమాండ్ చేసేవాడు. వ్యక్తిగత చిత్రాలను ఇంటర్నెట్‌లో పెడతానని బెదిరించి రూ.24.16 లక్షలు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల్లో తెలంగాణ ప్రభుత్వ అధికారి సహా వైద్యులు, వ్యాపారులు, అధ్యాపకులు, ప్రైవేటు ఉద్యోగులు, డెలివరీ సిబ్బంది, గిగ్ కార్మికులు, మహిళా పోలీసు అధికారి కూడా ఉన్నట్లు సమాచారం. ఇతర రాష్ట్రాలతో పాటు దుబాయ్, పాకిస్థాన్, టర్కీ, కెనడా తదితర ప్రాంతాల్లోనూ బాధితులు ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.

ఒకరి ఫొటోలతో 27 ఖాతాలు.. పోలీసుల దర్యాప్తు

కోల్‌కతాకు చెందిన చందన అనే యువతి ఫొటోలను ఉపయోగించి 27 నకిలీ ఖాతాలు సృష్టించినట్లు పోలీసులు గుర్తించారు. నేరానికి ఉపయోగించిన రెండు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్, పెన్‌డ్రైవ్‌ను స్వాధీనం చేసుకున్నారు. డీసీపీ కిరణ్ ఖరే పర్యవేక్షణలో ప్రత్యేక బృందం నిందితుడిని అరెస్టు చేసింది. సైదాబాద్ పోలీసులు కేసును దర్యాప్తు చేశారు. ఈ ఘటన సోషల్ మీడియాలో పరిచయమైన వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని మరోసారి గుర్తుచేస్తోంది. వ్యక్తిగత చిత్రాలు, వీడియోలు పంపేముందు ఆన్‌లైన్ పరిచయాల నిజస్వరూపాన్ని నిర్ధారించుకోవాలి. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే డబ్బులు చెల్లించకుండా ఆధారాలను భద్రపరిచి పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

నకిలీ నంబర్ ప్లేట్లు

• 100 వాహనాలు సీజ్! • పోలీసుల ఉక్కుపాదం

రోడ్డుపైదర్జాగాదూసుకెళ్తున్నారా? మీ వాహనానికి ఉన్న నంబర్ ప్లేట్ అసలుదేనా? కాసేపు ఆగండి.. చిన్న అక్రమం పెద్ద చిక్కుల్లో పడేయొచ్చు! వాహనం గుర్తింపును దాచేందుకు, ట్రాఫిక్ పోలీసుల కళ్లుగప్పేందుకు నకిలీ నంబర్ ప్లేట్లు వాడుతున్న వారికి హైదరాబాద్ పోలీసులు షాకిచ్చారు. ఎనిమిది నెలల్లోనే 100 కేసులు నమోదు చేసి, 100 వాహనాలను సీజ్ చేశారు. వీటిలో 88 ద్విచక్ర వాహనాలు, 12 నాలుగు చక్రాల వాహనాలున్నాయి. నంబర్ ప్లేట్ మార్చేస్తే చట్టం నుంచి తప్పించుకోవచ్చనుకుంటే పొరపాటే! నకిలీ రిజిస్ట్రేషన్ నంబర్లతో నేరాల దర్యాప్తుకు అడ్డుపడే ప్రయత్నాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. వాహన గుర్తింపుతో చెలగాటమాడితే చర్యలు తప్పవు.. నకిలీ నంబర్ ప్లేట్లతో తిరిగేవారూ.. తస్మాత్ జాగ్రత్త!



హైదరాబాద్‌లో నకిలీ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ల వినియోగంపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. వాహనాల అసలు గుర్తింపును దాచడం, ట్రాఫిక్ తనిఖీల నుంచి తప్పించుకోవడం, చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించడం వంటి ఘటనలపై ఫిర్యాదులు పెరగడంతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ ఏడాది ఎనిమిది నెలల వ్యవధిలో 100 కేసులు నమోదు చేసి, 100 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 88 ద్విచక్ర వాహనాలు, 12 కార్లు ఇతర నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయి. నకిలీ నంబర్ ప్లేట్ల ద్వారా వాహనాల అసలు వివరాలను దాచిపెట్టి, నేరాల దర్యాప్తుకు ఆటంకం కలిగించే అవకాశాలున్న నేపథ్యంలో పోలీసులు ఈ చర్యలను ముమ్మరం చేశారు.

నంబర్ ప్లేట్ల మోసాలపై కఠిన చర్యలు

నకిలీ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ల వినియోగం తీవ్రమైన చట్ట ఉల్లంఘన అని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి చర్యలు ట్రాఫిక్ నియంత్రణ, నేరాల నిరోధం, ప్రజల భద్రతకు సవాలుగా మారుతాయని పేర్కొన్నారు. వాహనాల గుర్తింపును దాచడం వల్ల దర్యాప్తులో సమస్యలు తలెత్తడంతో పాటు, నేరాలకు బాధ్యులైన వారు చట్టం నుంచి తప్పించుకునే ప్రమాదం ఉందని వివరించారు. వాహనాలకు సరైన రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నగరంలో రోడ్డు భద్రతను పెంచడం, అక్రమాలకు అడ్డుకట్ట వేయడం లక్ష్యంగా తనిఖీలు కొనసాగనున్నాయి.

ధర్మవిజయానికి ప్రతీక

విజయదశమి పండుగ: సీఎం రేవంత్ రెడ్డి

విజయదశమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. ధైర్యం, సత్యం, ఐకమత్యం, ఆత్మవిశ్వాసం వంటి విలువలను దసరా నేర్పుతుందని తెలిపారు. మహిషాసురుడిపై దుర్గాదేవి సాధించిన విజయం, రావణుడిపై శ్రీరాముడి గెలుపు ఈ పర్వదిన సందేశాన్ని గుర్తుచేస్తాయని అన్నారు. తెలంగాణలో జమ్మిచెట్టుకు పూజలు చేసి, జమ్మి ఆకులను బంగారంగా భావించి పెద్దలకు అందించడం ప్రత్యేక సంప్రదాయమని వివరించారు. ఈ ఆచారం ప్రకృతి ప్రేమను, పెద్దల పట్ల గౌరవాన్ని చాటుతుందన్నారు. విజయదశమి ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, కుటుంబాలన్నీ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజలకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, విజయాలు కలగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.



దసరా స్ఫూర్తితో ధర్మవిజయం: మాజీ సీఎం కేసీఆర్

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. జమ్మిచెట్టుకు పూజలు చేయడం, శుభసూచకమైన పాలపిట్టను దర్శించుకోవడం, అలాయ్ బలాయ్‌తో ప్రేమాభిమానాలు పంచుకోవడం, జమ్మి ఆకులను బంగారంగా భావించి ఇచ్చిపుచ్చుకోవడం, పెద్దల ఆశీర్వాదాలు తీసుకోవడం తెలంగాణ సంస్కృతిలోని గొప్ప సంప్రదాయాలని వివరించారు. ఈ ప్రత్యేకతలను గౌరవిస్తూ జమ్మిచెట్టును రాష్ట్ర వృక్షంగా, పాలపిట్టను రాష్ట్ర పక్షిగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు. భవిష్యత్తులోనూ ప్రజలు అధర్మంపై విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలను అన్ని రంగాల్లో విజేతలుగా నిలబెట్టినప్పుడే పండుగ స్ఫూర్తి సార్థకమవుతుందని పేర్కొన్నారు. ప్రజల కష్టాలు తొలగి, తెలంగాణలో సుఖసంతోషాలు, శుభాలు వెల్లివిరియాలని కేసీఆర్ ఆకాంక్షించారు.



దసరా స్ఫూర్తితో ఏపీ అభివృద్ధి

□ సీఎం చంద్రబాబు నాయుడు



ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి దసరా ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రజల్లో కొత్త ఆశలు, ఆత్మవిశ్వాసం నింపాలని ఆకాంక్షించారు.కూటమి ప్రభుత్వం రైతుల శ్రమకు తగిన ఫలితాలు అందించే దిశగా పనిచేస్తోందని తెలిపారు. మహిళల సాధికారతకు పెద్దపీట వేస్తూ, యువతకు ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు.రాష్ట్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలకు జగన్మాత అనుగ్రహం లభించాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. దుర్గమ్మ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రజల జీవితాల్లో శాంతి, సౌభాగ్యాలు నిండాలని కోరుకున్నారు.దసరా పండుగ రాష్ట్రప్రజలందరికీ ఆనందాన్ని, విజయాలను అందించాలని చంద్రబాబు తన సందేశంలో ఆకాంక్షించారు.

చెడుపై మంచిదే అంతిమ విజయం

□ మాజీ సీఎం వైఎస్ జగన్



వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలుగు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.మహిషాసురుడిని జగన్మాత సంహరించిన ఘట్టం చెడుపై మంచి, దుష్టశక్తులపై దైవశక్తుల విజయానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. చెడు ఎంత దుర్మార్గంగా ఉన్నా, ఎంతటి శక్తిని కలిగి ఉన్నా అంతిమంగా గెలుపు మంచినే వరిస్తుందని దసరా సందేశం చాటిచెబుతోందన్నారు. ఈ పర్వదినం ప్రజల్లో ధైర్యం, విశ్వాసం నింపాలని ఆకాంక్షించారు. జగన్మాత కరుణాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, కనకదుర్గమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు జగన్ తెలిపారు. విజయదశమి ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, ప్రజల జీవితాల్లో శుభాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించే విజయాన్ని గుర్తుచేసే ఈ పండుగ అందరికీ సంతోషాన్ని అందించాలని ఆయన సందేశమిచ్చారు.



తెలుగు రాష్ట్రాలకు హెచ్చరిక

□ బంగాళాఖాతంలో ఆవర్తనం

□ ఉరుములు, ఈదురుగాలులు

□ మూడు రోజుల పాటు వర్షా లు

ఎండలతో అల్లాడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వాతావరణం ఒక్కసారిగా మారనుంది. తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లోనూ పలు జిల్లాలకు వర్ష సూచన జారీ అయింది. అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

ఎండలతో ఉక్కిరిబిక్కిరవుతున్నప్రజలకు వాతావరణ శాఖ వర్షసూచన చేసింది.బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో అక్టోబర్ 19 నుంచి 21 వరకు పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతో పాటు కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు సంభవించవచ్చని తెలిపింది.గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉండటంతో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు సమాచారం.వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

ఏపీలోనూ పిడుగుల ముప్పు

ఆంధ్రప్రదేశ్‌లోనూ మంగళవారం పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.అల్లూరి,పశ్చిమ గోదావరి,ఏలూరు,కృష్ణా, గుంటూరు, బాపట్ల, నెల్లూరు జిల్లాలతో పాటు రాయలసీమ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడవచ్చని అంచనా వేసింది. ఇతర ప్రాంతాల్లోనూ అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున వర్షం పడే సమయంలో చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి. వాతావరణ పరిస్థితులను గమనిస్తూ అధికారుల సూచనలు పాటించాలని అధికారులు కోరుతున్నారు.



విశాఖలో పరిషత్ ఎన్నికలకు సర్వం సిద్ధం

విశాఖపట్నం జిల్లాలో పరిషత్ ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.అక్టోబర్ 21 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. జిల్లాలో నాలుగు జెడ్పీటీసీ, 53 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 23 నామినేషన్లకు చివరి తేదీ కాగా, 24న పరిశీలన నిర్వహిస్తారు. నవంబర్ 3న పోలింగ్, 5న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉంటాయి. ఎన్నికల కోసం 16 జోన్లు, 203 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. విధుల నిర్వహణకు 1,462 మంది సిబ్బందిని నియమించారు. పోలింగ్ సామగ్రి రవాణాకు 25 మార్గాలను గుర్తించారు. ఎన్నికల నియమావళి అమలుకు ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేశారు.ఎంపీటీసీ అభ్యర్థుల వ్యయ పరిమితి రూ.4 లక్షలు, జెడ్పీటీసీ అభ్యర్థులకు రూ.8 లక్షలుగా నిర్ణయించారు. జెడ్పీటీసీ నామినేషన్లు జిల్లా పరిషత్ కార్యాలయంలో, ఎంపీటీసీ నామినేషన్లు సంబంధిత మండల పరిషత్ కార్యాలయాల్లో స్వీకరిస్తారు. అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కోరారు.

జనసేన ఝలక్

□ అధిష్టానం ఆదేశాలు

□ మరోసారి చర్చలు.. నేతల పాట్లు



మేము తగ్గేదేలే అంటూ జన సైనికులు సవాల్ విసురుతున్నారు. విశాఖలో జనసేన పార్టీ కూటమికి జలక్ ఇచ్చింది. తమకు మరిన్ని స్థానాలు కావాలని పట్టు పట్టింది. ఫలితంగా సీట్ల సర్దుబాటు విషయంలో అయోమయం కొనసాగుతోంది. మరోసారి కూటమిలో తెలుగుదేశం ,జనసేన నేతలు చర్చలకు సిద్ధమయ్యారు.భారతీయ జనతా పార్టీతో ఎటువంటి సమస్య లేదు. జనసేన పార్టీ మాత్రం తమకు ఇచ్చిన స్థానాలు ఏమాత్రం సరిపోవని వాదిస్తోంది. మహా విశాఖ నగరపాలక సంస్థ రెండో సార్వత్రిక ఎన్నికలు రాజకీయ పార్టీలకు జీవన్మరణ సమస్యగా మారాయి. భారీగా పెరిగిన వార్డుల సంఖ్య 120. అంతకంటే ఎక్కువగా పదవుల కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్న వారి సంఖ్య ఉంది. ఈ నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సింగిల్ గా పోటీ చేస్తుంది. మరోవైపు తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన కూటమిగా ఏర్పడి రంగంలో దిగాయి. జీవీఎంసీ పరిధిలో జనసేనకు ముగ్గురు శాసనసభ్యులు ఉన్నారు. విశాఖపట్నం సౌత్, పెందుర్తి ,అనకాపల్లి నియోజకవర్గాల తో పాటు భీమిలి ,తూర్పు, పడమర ,ఉత్తరం నియోజకవర్గాల పరిధిలో ఉన్న జన సైనికులు చాలా కాలంగా కార్పొరేషన్ బరిలో దిగేందుకు సిద్ధమయ్యారు. సస్పెన్స్... మూడు రోజులు పాటు జరిగిన చర్చల లో తెలుగుదేశం 79, జనసేన 30, బిజెపి 11 స్థానాల లో పోటీ చేయాలని భావించారు. నామినేషన్ల చివరి రోజు విశాఖలో జనసేన బలానికి అనుగుణంగా 36 సీట్లు కావాలని కొత్త డిమాండ్ తెరమీదకు వచ్చింది. ఈ అయోమయంతో సీట్ల పంపకం సస్పెన్స్ గా మారింది.ఆశావహులు ఎవరికి వారే నేతల భరోసాతో నామినేషన్లు వేశారు.

భారీ సంఖ్యలో నామినేషన్లు

ఈ ఎన్నికలకు రికార్డ్ స్థాయిలో 120 వార్డులకు 1672 నామినేషన్ల వేశారు. భీమిలి జోన్ లో _ 48, మధురవాడ _ 83, తూర్పు 164, సౌత్ 249 , నార్త్ 273 ,వెస్ట్ 186,గాజువాక 407, అగనంపూడి 101, పెందుర్తి, 123 అనకాపల్లి 38 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మొదటి రెండు రోజుల్లో తక్కువ సంఖ్యలో నామినేషన్లు వచ్చాయి. చివరి రోజు పండల సంఖ్యలో ఆశావాహులు క్యూ కట్టారు. నామినేషన్ వేయకపోతే ఏం జరుగుతుందో అన్న అయోమయంలో భారీగా నామినేషన్లు వేశారు. జోన్లవారీగా భారతీయ జనతా పార్టీ 94 ,భారత కమ్యూనిస్టు పార్టీ 10, సిపిఎం 20 కాంగ్రెస్ పార్టీ, ఎన్సీపీ ఒకటి, దాఖలయ్యాయి. తెలుగుదేశం పార్టీ 504 , జనసేన , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 365 నామ పత్రాలు దాఖలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థులు 299 మంది నామినేషన్లు వేశారు. మొత్తం 120 వార్డులకు 1672 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలన అనంతరం మరో రెండు రోజులు ఉపసంహరణకు గడువు మిగిలి ఉంది.

బుజ్జగింపుల పర్వం

జనసేన, తెలుగుదేశం పార్టీలు తమ నేతలతో ఆశావహులను బుజ్జగించేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి. ఎవరికి వారే మాకే సీటు దక్కాలంటూ డిమాండ్ చేస్తున్నారు. శాసనసభ్యులు ఈ పరిస్థితికి ఏం చేయాలో అర్థం కాక అయోమయంలో పడ్డారు. ఒక్కొక్కరిని పిలిచి పార్టీ కోసం త్యాగం చేయాలంటూ ప్రాధేయపడుతున్నారు. సంవత్సరాల తరబడి పార్టీ కోసం త్యాగాలు చేసిన తమ కష్టానికి ప్రతిఫలం లేదని అభ్యర్థులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.పోటీలో కచ్చితంగా నిలబడి గెలుస్తామని ధీమాగా ఉన్నారు. పొత్తు ధర్మంలో భాగంగా ఎవరు రాజీ పడతారో ఎవరు తొడగడతారు మరో రెండు రోజుల్లో తేలిపోతుంది. శభాష్ కొణతాల... జిల్లాలో సీనియర్ రాజకీయవేత్త కొణతాల. రామకృష్ణ మరోసారి తన సత్తా చాటారు. అనకాపల్లి నియోజకవర్గ పరిధిలో ఆరు వార్డులకు కూటమి తరపున కేవలం ఒకే ఒక నామినేషన్ దాఖలు కావడం విశేషం. తన రాజకీయ అనుభవం, ఎత్తుగడలతో కూటమికి తలనొప్పులు లేకుండా చేశారనేది స్పష్టమవుతుంది. విశాఖ నగరంలో హామీలతో తల నొప్పులు.. విశాఖ మహానగరంలో నగర అధ్యక్షుడు పంశీకృష్ణ శ్రీనివాస్ ఒకవైపు ,జిల్లా పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు మరోవైపు అనుచరులకు హామీలు ఇచ్చేశారు. ఫలితంగా జన సైనికులు ఎవరికి వారే మాకే సీటు అంటూ ఆశల పల్లకిలో ఊరేగారు. వారి హామీలతో ఈ యుద్ధ వాతావరణం ఏర్పడిందని భావిస్తున్నారు. ప్రస్తుతం నామినేషన్లు వేసిన వారిని బొజ్జగించేందుకు అన్నివిధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. తొడగొట్టిన వీరులు ఎవరు రాజీకి వస్తారో ఎవరు యుద్ధానికి సై అంటారు. వేచి చూడాల్సిందే.

యూసుఫ్ పఠాన్‌కు వివాదాస్పద భూమి!

□ పార్టీ మారిన వేళ గుజరాత్ సర్కారు నజరానా



మాజీ క్రికెటర్, మాజీ తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ యూసుఫ్ పఠాన్‌కు వడోదరలో వివాదాస్పద స్థలం కేటాయించేందుకు గుజరాత్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది.మొత్తం 978
చదరపు మీటర్ల మున్సిపల్ స్థలాన్ని ఆయనకు కేటాయించే ప్రతిపాదనను వడోదర మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ముందుకు తీసుకొచ్చింది. ఇందులో 500 చదరపు మీటర్ల స్థలాన్ని నివాస అవసరాల కోసం ఉచితంగా ఇవ్వాలని, మిగిలిన 478 చదరపు మీటర్లను నిర్ణయించిన విలువలో 55 శాతం రాయితీ ధరకు బదిలీ చేయాలని ప్రభుత్వం సూచించింది. ఈ స్థలం విలువను గతంలో చదరపు మీటరుకు రూ.2.10 లక్షలుగా అంచనా వేశారు. మొత్తం విలువ సుమారు రూ.20.5 కోట్లుగా లెక్కించారు. అయితే, స్థల కేటాయింపునకు స్టాండింగ్ కమిటీతో పాటు మున్సిపల్ జనరల్ బోర్డు ఆమోదం అవసరం. ప్రభుత్వ నిర్ణయం ప్రత్యేక సందర్భానికి మాత్రమే వర్తిస్తుందని, దీనిని ఇతరులకు వర్తించే సాధారణ విధానంగా పరిగణించరాదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

2012 నుంచి భూవివాదం

వడోదరలోని తాండల్జా ప్రాంతంలో ఉన్న ఈ స్థలాన్ని 99 ఏళ్ల లీజుపై బహిరంగ వేలం లేకుండా కేటాయించాలని యూసుఫ్ పఠాన్ 2012లోనే మున్సిపల్ సంస్థను కోరారు. ఆయన కుటుంబ నివాసానికి అనుకుని ఉన్న ఈ స్థలాన్ని భద్రత, నివాస అవసరాల దృష్ట్యా కోరినట్లు అప్పటి దరఖాస్తులో పేర్కొన్నారు. స్థానిక సంస్థ ఆమోదించినప్పటికీ, 2014లో గుజరాత్ ప్రభుత్వం ప్రతిపాదనను తిరస్కరించింది. అయినప్పటికీ స్థలానికి కంచె వేసి ఆక్రమించుకున్నారని మున్సిపల్ సంస్థ ఆరోపించింది. 2024లో బహరంపూర్ నుంచి తృణమూల్ కాంగ్రెస్ ఎంపీగా గెలిచిన కొద్ది రోజులకే ఆయనకు ఆక్రమణ నోటీసు జారీ అయింది. దీనిపై హైకోర్టును ఆశ్రయించిన పఠాన్‌కు 2025లో చుక్కెదురైంది. కాగా, 2026 ఆగస్టు 31న ఆయన హైకోర్టులో దాఖలు చేసిన అప్పీలును ఉపసంహరించుకున్నారు. అంతకుముందు ఆగస్టు 13న ప్రభుత్వం స్థల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. ఈ పరిణామాలు ఆయన తృణమూల్ కాంగ్రెస్‌ను వీడి మరో పార్టీలో చేరిన నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అయితే, స్థల కేటాయింపు ఇంకా స్థానిక సంస్థల ఆమోద ప్రక్రియను పూర్తి చేసుకోవాల్సి ఉంది.

2035 నాటికి వృద్ధుల నగరంగా బీజింగ్!

□ జనాభాలో మూడో వంతు 60 ఏళ్లు దాటినవారే



చైనా రాజధాని బీజింగ్ 2035 నాటికి అత్యధిక వృద్ధ జనాభా కలిగిన నగరంగా మారనుంది. నగర జనాభాలో మూడో వంతు మంది 60 ఏళ్లు పైబడినవారే ఉంటారని అధికారిక బీజింగ్ డైలీ వెల్లడించింది. 2025 చివరి నాటికి బీజింగ్‌లో 60 ఏళ్లు పైబడిన శాశ్వత నివాసితులు 52.9 లక్షల మంది ఉన్నారు. ఇది నగర మొత్తం జనాభాలో దాదాపు నాలుగోవంతు. రాబోయే తొమ్మిదేళ్లలో వృద్ధుల సంఖ్య మరింత పెరగనుండటంతో ప్రభుత్వం సామాజిక భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది.

వృద్ధులకు పెన్షన్లు..

వృద్ధుల అవసరాలను తీర్చేందుకు బీజింగ్ ప్రభుత్వం ప్రాథమిక పెన్షన్‌ను పెంచడంతో పాటు సంక్షేమ చర్యలను విస్తరిస్తోంది. మరోవైపు చైనాలో జననాల రేటు తగ్గడం, వృద్ధుల సంఖ్య పెరగడం ఆర్థిక వ్యవస్థకు సవాలుగా మారాయి.జననాలను ప్రోత్సహించేందుకు ఈ ఏడాది చైనా ప్రభుత్వం సుమారు 180 బిలియన్ యువాన్లు,అంటే దాదాపు 2,692 కోట్ల డాలర్లు ఖర్చు చేయాల్సి రావచ్చని రాయిటర్స్ అంచనాలు సూచిస్తున్నాయి. పెన్షన్ల చెల్లింపులు పెరుగుతున్న సమయంలో ప్రభుత్వ ఆర్థిక వనరులపై ఒత్తిడి అధికమవుతోంది.

తగ్గుతున్న జనాభా..

చైనా జనాభా 2022 నుంచి వరుసగా తగ్గుతోంది. వృద్ధాప్యం వేగంగా పెరుగుతుండటంతో ఉద్యోగుల సంఖ్య తగ్గడం, పెన్షన్ వ్యవస్థపై భారం పెరగడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. దేశీయ వినియోగాన్ని పెంచాలని, అప్పులను నియంత్రించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్న సమయంలో ఈ పరిస్థితులు మరింత క్లిష్టంగా మారుతున్నాయి. రాబోయే సంవత్సరాల్లో కోట్లాది మంది ఉద్యోగ విరమణ చేయనుండటంతో కార్మికుల కొరత కూడా పెరిగే అవకాశముంది. జనాభా మార్పులు చైనా ఆర్థిక ప్రణాళికలకు కీలక సవాలుగా నిలుస్తున్నాయి.

పిల్లల సంఖ్య తగ్గితే..

జనాభా నిపుణులు, ఆర్థికవేత్తల అభిప్రాయం ప్రకారం, ప్రస్తుతం పిల్లల సంఖ్య తగ్గడం భవిష్యత్తులో కుటుంబాల సంఖ్యపై ప్రభావం చూపుతుంది. దీనివల్ల గృహ అవసరాలు, వస్తువుల కొనుగోళ్లు, దేశీయ వినియోగం వృద్ధి నెమ్మదించే ప్రమాదముంది. జననాలను ప్రోత్సహించడం, వృద్ధులకు మెరుగైన సంక్షేమం అందించడం చైనా ప్రభుత్వానికి కీలక ప్రాధాన్యాలుగా మారాయి. వృద్ధుల పెరుగుదలతో పాటు యువ జనాభా తగ్గుదల చైనా భవిష్యత్తు ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేసే ప్రధాన అంశాలుగా నిలుస్తున్నాయి.

విశాఖలో పరిషత్ ఎన్నికలకు సర్వం సిద్ధం

విశాఖపట్నం జిల్లాలో పరిషత్ ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.అక్టోబర్ 21 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. జిల్లాలో నాలుగు జెడ్పీటీసీ, 53 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 23 నామినేషన్లకు చివరి తేదీ కాగా, 24న పరిశీలన నిర్వహిస్తారు. నవంబర్ 3న పోలింగ్, 5న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉంటాయి. ఎన్నికల కోసం 16 జోన్లు, 203 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. విధుల నిర్వహణకు 1,462 మంది సిబ్బందిని నియమించారు. పోలింగ్ సామగ్రి రవాణాకు 25 మార్గాలను గుర్తించారు. ఎన్నికల నియమావళి అమలుకు ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేశారు.ఎంపీటీసీ అభ్యర్థుల వ్యయ పరిమితి రూ.4 లక్షలు, జెడ్పీటీసీ అభ్యర్థులకు రూ.8 లక్షలుగా నిర్ణయించారు. జెడ్పీటీసీ నామినేషన్లు జిల్లా పరిషత్ కార్యాలయంలో, ఎంపీటీసీ నామినేషన్లు సంబంధిత మండల పరిషత్ కార్యాలయాల్లో స్వీకరిస్తారు. అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కోరారు.

ఫ్రాన్స్‌లో హింస.. రాత్రి కర్ఫ్యూ!

□ జీవన వ్యయాల పెరుగుదలపై ప్రజాగ్రహం



ఫ్రాన్స్‌లో పెరుగుతున్న నిత్యావసర ధరలకు వ్యతిరేకంగా చెలరేగిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పారిస్‌తో పాటు ఉత్తర ఫ్రాన్స్‌లోని నాలుగు నగరాల్లో రాత్రి పాక్షిక కర్ఫ్యూ విధించింది. సోమవారం, మంగళవారం రాత్రి 8 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని ప్రధాని సెబాస్టియన్ లెకోర్ము కార్యాలయం ప్రకటించింది. పారిస్‌లో నిరసనలపై ప్రత్యేక ఆంక్షలు విధించారు. ప్రజా భద్రతను పునరుద్ధరించేందుకు కట్టుబడి ఉన్నామని ప్రధాని స్పష్టం చేశారు.

ఆందోళనల్లో విధ్వంసం.. వేలాది అరెస్టులు

శనివారం ఫ్రాన్స్ వ్యాప్తంగా సుమారు ఐదు లక్షల మంది జీవన వ్యయాల పెరుగుదలకు వ్యతిరేకంగా నిరసనల్లో పాల్గొన్నారు.మొదట విద్యార్థుల సమస్యలతో ప్రారంభమైన ఉద్యమం ధరల పెరుగుదలపై విస్తరించింది. కొన్ని ప్రాంతాల్లో ఆందోళనకారులు పోలీసులపై దాడులు చేయడం, ప్రభుత్వ భవనాలకు నిప్పంటించడం, దుకాణాలను దోచుకోవడం, వాహనాలను తగులబెట్టడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా 2,500 మందికి పైగా అరెస్టయ్యారు. దాదాపు వెయ్యి మంది భద్రతా సిబ్బంది గాయపడ్డారు. వేలాది వ్యాపార సంస్థలు నష్టపోయాయి.

లూవ్రే వద్ద నిరసనలు.. ప్రభుత్వంపై ఒత్తిడి

సోమవారం పారిస్‌లోని ప్రసిద్ధ లూవ్రే మ్యూజియం ప్రవేశద్వారాన్ని కొందరు నిరసనకారులు అడ్డుకోవడంతో సందర్శకులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ధరల పెరుగుదలపై ప్రజల్లో ఆగ్రహం పెరగడానికి డీజిల్ ధరలు మార్చి నుంచి దాదాపు 40 శాతం, పెట్రోల్ ధరలు 25 శాతం పెరగడం, ఐదేళ్లలో ఆహార ధరలు 25 శాతం ఎగబాకడం ప్రధాన కారణాలుగా నిలిచాయి.పరిస్థితుల నేపథ్యంలో డిజిటల్ మంత్రి ఆన్ లె హెనాన్స్ ఆన్‌లైన్ విక్రయ వేదికలపై దొంగిలించిన వస్తువుల ప్రకటనలను తొలగించాలని కోరారు. అంతర్గత వ్యవహారాల మంత్రి రాజీనామాను అధ్యక్షుడు మాక్రాన్ అంగీకరించలేదు.

ఎన్నికల ముందు రాజకీయ ప్రకంపనలు

వచ్చే ఏప్రిల్, మే నెలల్లో జరగనున్న అధ్యక్ష ఎన్నికలకు ఆరు నెలల ముందు ఈ పరిణామాలు ప్రభుత్వానికి సవాలుగా మారాయి.అవసరమైతే అత్యవసర పరిస్థితిని విధించే అంశాన్ని ప్రధాని తోసిపుచ్చలేదు. యూరోపియన్ యూనియన్ హింసను ఖండిస్తూనే శాంతియుత నిరసన హక్కును కాపాడాలని సూచించింది. జర్మనీ ఫ్రాన్స్ ప్రయాణాలపై హెచ్చరికలు జారీ చేసింది. బెల్జియంలోనూ పోలీసులకు, నిరసనకారులకు మధ్య ఘర్షణలు చోటుచేసుకోగా, స్పెయిన్, పోర్చుగల్‌లో గృహవసతి ఖర్చులపై ఆందోళనలు కొనసాగుతున్నాయి. ధరల భారం, ప్రజాగ్రహం ఐరోపా దేశాల్లో రాజకీయ చర్చను తీవ్రతరం చేస్తున్నాయి.

పేదల ఇళ్లపై కాంగ్రెస్ ప్రశ్నల వర్షం



కార్యకర్తలను కేసుల్లోకి నెట్టొద్దు: బీటెక్ రవిఅవినాష్‌రెడ్డి వ్యాఖ్యలపై టీడీపీ విమర్శులుపులివెందులలో ప్రస్తుత రాజకీయ ఉద్రిక్తతలకు వైఎస్సార్‌సీపీ గతంలో అనుసరించిన విధానాలే కారణమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి ఆరోపించారు.ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కార్యకర్తలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలని సూచించారు. అధికారంలోకి వస్తే ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులు, ఎంపీటీసీలతో రాజీనామాలు చేయిస్తామన్న వ్యాఖ్యలు సమంజసం కాదన్నారు. గతంలో సింహాద్రిపురం, తొండూరు, లింగాల ప్రాంతాల్లో ఎన్నికల సందర్భంగా జరిగిన ఘటనలను ప్రస్తావిస్తూ, నామినేషన్ల విషయంలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. రాజకీయ నాయకులు ప్రశాంతతను కాపాడేలా వ్యవహరించాలని,కార్యకర్తలను రాజకీయ ప్రయోజనాల కోసం ఇబ్బందుల్లోకి నెట్టవద్దని హితవు పలికారు.

పులివెందులలో శాంతిభద్రతలకు సహకరించాలి

గతంలో కార్యకర్తలకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో తాను పోటీకి దూరంగా ఉన్నసందర్భాలున్నాయని బీటెక్ రవి తెలిపారు. ప్రస్తుతం పులివెందులలో చోటుచేసుకున్న పరిణామాలతో సుమారు 560 మంది కార్యకర్తలు కేసుల్లో చిక్కుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులపై రాళ్లు రువ్వడం, టియర్ గ్యాస్ ప్రయోగం వంటి పరిణామాలు దురదృష్టకరమన్నారు.కార్యకర్తలను కాపాడటమే నాయకత్వ లక్షణమని, వారిని కేసుల్లోకి నెట్టడం సరికాదని వ్యాఖ్యానించారు. హింస ద్వారా సానుభూతి పొందాలనే ప్రయత్నాలను మానుకోవాలని సూచించారు. పులివెందులలో శాంతిభద్రతలను కాపాడేందుకు అన్ని పార్టీలు సహకరించాలని, అల్లర్లకు పాల్పడిన వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

విజయవాడ మేయర్ బరిలో 21 మంది అభ్యర్థులు

విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ పదవికి 21 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అక్టోబర్ 19న వెల్లడించారు. ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని 86 వార్డులున్న కార్పొరేషన్‌లో మేయర్ స్థానానికి సోమవారం మరో రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం అభ్యర్థుల్లో స్వతంత్రులే అత్యధికంగా 10 మంది ఉండటం విశేషం. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు, కాంగ్రెస్ నుంచి ఒకరు, జనసేన నుంచి ఒకరు నామినేషన్లు ఆమోదం పొందాయి. మరో ఆరుగురు ఇతర పార్టీల తరఫున పోటీలో నిలిచారు.

వీరిలో ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, ఆమ్ ఆద్మీ పార్టీ, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ, రిపామ్ పార్టీ ఆఫ్ ఇండియా, భారతీయ చైతన్య యువజన పార్టీ అభ్యర్థులు ఉన్నారు. టీడీపీ, బీజేపీ, సీపీఐ, సీపీఎం, బీఎస్పీ నుంచి మేయర్ పదవికి నామినేషన్లు దాఖలు కాలేదని జాబితాలో పేర్కొన్నారు. పరిశీలన పూర్తవడంతో అభ్యర్థుల ఉపసంహరణపై ఆసక్తి నెలకొంది. ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత తుది పోటీపై స్పష్టత రానుంది.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు!

నామినేషన్లపై పార్టీలకు అధికారుల సూచనలు




వేంపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా వేంపల్లి ఎంపీడీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నామినేషన్ల దాఖలు విధానం, పత్రాల సమర్పణ, అవసరమైన ధ్రువపత్రాలపై రిటర్నింగ్ అధికారి, ఆర్వో అవగాహన కల్పించారు. అభ్యర్థులు నామినేషన్ పత్రాలను సక్రమంగా నింపి, అవసరమైన పత్రాలను జతచేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి పార్టీ తప్పనిసరిగా పాటించాలని,నిబంధనల ఉల్లంఘనపై చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు సహకరించాలి

నామినేషన్ల స్వీకరణ సమయంలో అభ్యర్థులు, రాజకీయ పార్టీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగిన సూచనలు చేశారు. ఎన్నికల నిబంధనలపై సందేహాలుంటే ముందుగానే సంబంధిత అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని రిటర్నింగ్ అధికారి కోరారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ వి. నాగసుధ, వేంపల్లి ఎంపీడీవో, తహసీల్దార్, ఇతర ఎన్నికల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఎన్నికల నియమాలపై అవగాహనతో వ్యవహరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు.

ఎంపీటీసీ మద్దతు వివాదం

వైసీపీ కార్యకర్తలపై దాడి!



ఉద్యోగుల డిమాండ్లకు ఓకే!



సెప్టెంబర్ 19 (రాజ్య సంస్కరణ ప్రతినిధి): డీఏఈఎస్ఐ (డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్) శిక్షణ తరగతిని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్‌చంద్ర శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డీఏఈఎస్ఐ కార్యక్రమం ఉద్దేశాలను వివరించారు. ఎరువుల డీలర్లు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఏఓ తిరుపతిరెడ్డి, డీఈఎస్ఐ కార్యక్రమం ప్రెసిడెంట్ రాంచందర్‌రావు, కేవీకే మల్యాల డాక్టర్ సుహాసిని పాల్గొన్నారు. డీఏఈఎస్ఐ శిక్షణ పొందుతున్న ఎరువుల డీలర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

దేశంలో నిశ్శబ్ద విప్లవం

కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలి... రాహుల్ నాయకత్వానికి ఆదరణ

మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు!



రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా నిశ్శబ్ద రాజకీయ మార్పు సాగుతోందని రాష్ట్ర మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యామ్నాయం కోసం ప్రజలు చూస్తున్నారని పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ చార్మినార్ వద్ద నిర్వహించిన రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర స్మారక దినోత్సవం, రాజీవ్ సద్భావన పురస్కార ప్రదానోత్సవంలో ఆయన మాట్లాడారు.క్లిష్ట పరిస్థితుల్లో రాహుల్ పార్టీకి నాయకత్వం అందించారని, కాంగ్రెస్ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం పెరుగుతోందని తెలిపారు. లౌకిక వాదం, ప్రజాస్వామ్యం, జాతీయ సమైక్యత పరిరక్షణకు కార్యకర్తలు రాహుల్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

క్షేత్రస్థాయి కార్యకర్తలకు ప్రాధాన్యం

గత బీఆర్ఎస్ పాలనలో ఇబ్బందులు ఎదుర్కొంటూ పార్టీ కోసం పనిచేసిన క్షేత్రస్థాయి కార్యకర్తల సేవలను గుర్తించాలని ఉత్తమ్ కోరారు. వారి కృషి వల్లే తెలంగాణలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావడానికి బాట పడిందన్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వం, పార్టీ మధ్య సమన్వయం పెరగాలని పేర్కొన్నారు. 1990 నుంచి సద్భావన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాజీ పీసీసీ అధ్యక్షుడు వి. హనుమంతరావును అభినందించారు.

రాజీవ్ ఆశయాలే ఐక్యతకు బాట

రాజీవ్‌గాంధీ జాతీయ సమైక్యత, మతసామరస్యం, సమాచార సాంకేతికత, పంచాయతీరాజ్, యువత సాధికారతకు చేసిన కృషిని ఏఐసీసీ కార్యదర్శి సచిన్ ఎం. సావంత్ కొనియాడారు. ఓటు హక్కు వయసును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించడం, స్థానిక పాలనలో మహిళల భాగస్వామ్యానికి ప్రోత్సాహం అందించడం ఆయన సేవల్లో ముఖ్యమైనవని గుర్తుచేశారు. కుల, మత విభజనలను అధిగమించి ప్రేమ, సామరస్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైద్యరంగంలో సేవలందిస్తున్న డాక్టర్ సి. మల్లికార్జునను సత్కరించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అంకూర్ లో విత్తనాల వివాదం

మహిళల వినూత్న నిరసన



వనపర్తి మండలం అంకూర్ లో వేరుశనగ విత్తనాల పంపిణీ వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. తమకు విత్తనాలు ఇస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసిన అధికారులు, కనీస సమాచారం లేకుండానే ఇతరులకు పంపిణీ చేశారని ఆరోపిస్తూ మహిళా సంఘాల సభ్యులు రోడ్డెక్కారు. వనపర్తి-మహబూబ్‌నగర్ ప్రధాన రహదారిపై బొడ్డెమ్మలు కొడుతూ వినూత్నంగా నిరసన తెలిపారు. పిండి, విత్తనాల కోసం ఒక్కొక్కరి నుంచి రూ.500, పాస్ బుక్ ,ఆధార్ జిరాక్స్ లతోపాటు మరో రూ.200 తీసుకున్నారని మహిళా సంఘం అధ్యక్షురాలు వెల్లడించారు. డబ్బులు చెల్లించిన తమకు విత్తనాలు ఇవ్వకుండా, కాంగ్రెస్ కార్యకర్తలకు ఎలా పంపిణీ చేస్తారని అధికారులను నిలదీశారు. ప్రశ్నిస్తే తమకు తెలియదంటూ సమాధానం దాటవేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహిళల ఆందోళనకు బీఆర్ఎస్ నాయకులు కె. మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి,రవిప్రకాష్ రెడ్డి,ధర్మనాయక్,మాధవరెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు. విత్తనాల పంపిణీలో జరిగిన అవకతవకలపై అధికారులు స్పందించి న్యాయం చేయాలని మహిళలు డిమాండ్ చేశారు.

నామినేషన్ల తిరస్కరణపై న్యాయపోరాటానికి రాచమల్లు



ప్రొద్దుటూరు మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల తిరస్కరణపై న్యాయపోరాటం చేస్తామని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ప్రకటించారు. వైసీపీ, కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థులకు చెందిన 163 నామినేషన్లు తిరస్కరించగా, టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థుల 52 నామినేషన్లను మాత్రమే ఆమోదించారని ఆరోపించారు. సోమవారం వైసీపీ చైర్మన్ అభ్యర్థి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ల దాఖలు,పరిశీలన సమయంలో తమ అభ్యర్థులను ఇబ్బందులకు గురిచేశారని, పోలీసుల లాఠీచార్జిలో పలువురు గాయపడ్డారని పేర్కొన్నారు. ఓ కార్యకర్తకు కంటికి తీవ్ర గాయం కావడంతో హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి తరలించారని తెలిపారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్, మున్సిపల్ చీఫ్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. కూటమి చైర్మన్ అభ్యర్థి నంద్యాల రాఘవరెడ్డి అభ్యర్థిత్వం పైనా అభ్యంతరాలు వ్యక్తం చేస్తామని చెప్పారు.

ప్రొద్దుటూరులో నామినేషన్ల వేళ వైసీపీ ఆందోళన

ప్రొద్దుటూరు మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పరిశీలన సందర్భంగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, వైసీపీ చైర్మన్ అభ్యర్థి పోరెడ్డి నరసింహారెడ్డి సహా పార్టీ నాయకులను కార్యాలయంలోకి అనుమతించలేదని ఆరోపిస్తూ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ క్రమంలో పోలీసులు లాఠీచార్జి చేయడంతో పలువురు కార్యకర్తలు గాయపడినట్లు సమాచారం. పోలీసుల చర్యను నిరసిస్తూ వైసీపీ శ్రేణులు నినాదాలు చేశాయి.

నిజాయితీతో మనసులు గెలిచిన ఆర్టీసీ కండక్టర్



పండుగ వేళ రూ.10 వేల విలువైన నూతన వస్త్రాల బ్యాగ్‌ను పోగొట్టుకున్న కుటుంబానికి ఆర్టీసీ కండక్టర్ కె. శ్రీనివాసులు తన నిజాయితీతో ఆనందాన్ని తిరిగి అందించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని రేవల్లి మండలం నాగపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సునీత కుటుంబ సభ్యులు పండుగ కోసం నాగర్‌కర్నూల్‌లో కొత్త బట్టలు కొనుగోలు చేశారు. అనంతరం కొల్లాపూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా, వస్త్రాల బ్యాగ్‌ను బస్సులోనే మరిచిపోయి దిగిపోయారు. కొద్దిసేపటి తర్వాత బ్యాగ్ కనిపించకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే కండక్టర్ శ్రీనివాసులును సంప్రదించారు. స్పందించిన ఆయన బ్యాగ్‌ను భద్రంగా ఉంచి, ప్రయాణికుల పట్ల తన బాధ్యతను చాటుకున్నారు. అంతటితో ఆగకుండా నాగపూర్ గ్రామానికి స్వయంగా వెళ్లి సునీతకు బ్యాగ్‌ను అప్పగించారు. ఆయన నిస్వార్థ సేవకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ప్రయాణికులు కండక్టర్‌ను అభినందించారు.

సబ్ ప్లాన్ నిధుల ఖర్చు చేయండి

ఆర్థిక సంస్కరణలు, ఆదాయ వనరులపై ఫోకస్



ఎస్సీ, ఎస్టీ నిధుల వినియోగంపై భట్టి విక్రమార్క సమీక్ష

ఎస్టీ వర్గాల అభ్యున్నతికి బడ్జెట్ లో కేటాయించిన సబ్ ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో శాఖల వారీగా కేటాయింపులు, ఇప్పటివరకు జరిగిన ఖర్చును పరిశీలించారు. నిధుల వినియోగంలో వెనుకబడిన శాఖలు వ్యయాన్ని వేగవంతం చేయాలని, కేటాయింపులకు అనుగుణంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని స్పష్టం చేశారు. వ్యవసాయం, వైద్యం, ఇంధనం, పురపాలక, పంచాయతీరాజ్, సాంఘిక సంక్షేమం, పరిశ్రమలు, గిరిజన సంక్షేమ శాఖలతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించి, నిధుల ఖర్చులో అంతరాలను తగ్గించాలని సూచించారు.

ఆదాయ పెంపునకు పటిష్ట కార్యాచరణ

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆర్థిక సంస్కరణలు, అదనపు ఆదాయ వనరుల గుర్తింపు, రుణాల పునర్వ్యవస్థీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని భట్టి విక్రమార్క సూచించారు. వ్యయ నియంత్రణతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అవసరమైన నిధులు సమకూరేలా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఆర్థిక నిర్వహణలో నిపుణులు, అనుభవజ్ఞులైన కన్సల్టెంట్ల సలహాలు తీసుకోవాలని తెలిపారు. బడ్జెట్ కేటాయింపులు, నిధుల వినియోగం, అభివృద్ధి లక్ష్యాల మధ్య సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు.

మైదుకూరు మున్సిపల్ ఎన్నిక వాయిదా!

నామినేషన్ పత్రాల చించివేతతో బ్రేక్

కడప జిల్లాలోని మైదుకూరు మున్సిపల్ ఎన్నిక వాయిదా పడింది. నామినేషన్ కేంద్రాల్లో అభ్యర్థుల పత్రాలు చించివేసిన ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు వెలుగులోకి రావడంతో ఎన్నికల ప్రక్రియలో ఆటంకం ఏర్పడింది. ఈ పరిణామాల నేపథ్యంలో నామినేషన్ల పరిశీలన నిర్వహించడం సాధ్యం కాదని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు నివేదిక సమర్పించారు. సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా పరిస్థితిని పరిశీలించిన అధికారులు, ఎన్నికల ప్రక్రియ కొనసాగింపుపై సందిగ్ధత నెలకొన్నట్లు గుర్తించారు. నామినేషన్ పత్రాల చించివేత ఘటన ఈ నిర్ణయానికి కీలకంగా మారింది.కలెక్టర్ నివేదికతో ఎన్నికల కమిషన్ నిర్ణయంకలెక్టర్ సమర్పించిన నివేదికను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల కమిషన్ మైదుకూరు మున్సిపల్ ఎన్నికను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. తదుపరి ఎన్నికల తేదీలను తర్వాత ప్రకటించనున్నట్లు కమిషన్ వెల్లడించింది. దీంతో ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల్లో కొత్త షెడ్యూల్‌పై ఉత్కంఠ నెలకొంది. నామినేషన్ పత్రాల చించివేత ఘటనపై వెలుగులోకి వచ్చిన దృశ్యాలు, అధికారుల నివేదిక తదుపరి చర్యల్లో కీలకంగా మారనున్నాయి. ఎన్నికల కమిషన్ తదుపరి నిర్ణయం మేరకు మైదుకూరు మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ తిరిగి ప్రారంభం కానుంది. తాజా షెడ్యూల్ కోసం అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎదురు చూస్తున్నాయి.

ఆర్టీసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగుల పోరు



ఏపీఎస్ఆర్టీసీ పరిరక్షణ, ఉద్యోగుల ఉపాధి భద్రత కోసం అక్టోబర్ 22, 23 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా నల్లబ్యాడ్జీలతో నిరసనలు చేపట్టనున్నట్లు ఏపీ పీటీడీ (ఆర్టీసీ) ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రకటించింది. 1,450 విద్యుత్ బస్సుల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు పిలిచిన టెండర్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని 29 డిపోల్లో జీసీసీ విధానంలో ప్రైవేటు సంస్థలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. విద్యుత్ బస్సుల వినియోగానికి తాము వ్యతిరేకం కాదని, వాటిని ఆర్టీసీయే కొనుగోలు చేసి సొంత సిబ్బందితో నడపాలని స్పష్టం చేసింది. డిపోలు, మౌలిక సదుపాయాలను ప్రైవేటుకు అప్పగించవద్దని, ఖాళీగా ఉన్న 15 వేల పోస్టులను భర్తీ చేయాలని, మూసివేసిన నాలుగు డిపోలను పునఃప్రారంభించాలని కోరింది. గతంలో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా యాజమాన్యం ఏకపక్షంగా టెండర్లు పిలిచిందని జేఏసీ కన్వీనర్లు వై. శ్రీనివాసరావు, పలిశెట్టి దామోదరరావు విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి టెండర్లు రద్దు చేసి చర్చలు జరపాలని కోరారు. అప్పటికీ స్పందన లేకుంటే అక్టోబర్ 26న విజయవాడలో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించి, ఉదయం 11.30 గంటలకు భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

జీవీఎంసీ మేయర్ బరిలో 21 మంది అభ్యర్థులు

విశాఖపట్నం జీవీఎంసీ మేయర్ ఎన్నికల్లో నామినేషన్ల పరిశీలన పూర్తయింది. మొత్తం 29 నామినేషన్లు దాఖలు కాగా, ఎన్నికల నిబంధనల



ప్రకారం ఎనిమిదింటిని తిరస్కరించినట్లు మేయర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దయానిధి అక్టోబర్ 19న వెల్లడించారు. మిగిలిన 21 నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో కాంగ్రెస్ తరఫున ఆరు, వైఎస్సార్‌సీపీ నుంచి మూడు, టీడీపీ నుంచి రెండు, బీఎస్పీ నుంచి ఒకటి, ఇతర పార్టీల నుంచి రెండు నామినేషన్లు ఉన్నాయి. ఏడుగురు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లకు కూడా ఆమోదం లభించింది. వరుదు కళ్యాణి, పేడాడ రమణ కుమారి, వెంకట విజయకుమారి తిప్పలతో పాటు పలు పార్టీల అభ్యర్థులు బరిలో నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 21 చివరి తేదీగా నిర్ణయించారు. ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన తర్వాత మేయర్ పదవికి పోటీపడే అభ్యర్థుల తుది చిత్రం స్పష్టంకానుంది.

మరణంలోనూ ముగ్గురికి ప్రాణం పోసిన రమేష్

